



EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
సోమవారం
12-01-2026
పేజీలు: 02

# మన శంకర వరప్రసాద్ గారు రివ్యూ

ఈ సంక్రాంతి కానుకగా ప్లాన్ చేసిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రాల్లో ఫ్యామిలీ ఆడియెన్స్ లో విపరీతమైన బజ్ ని నమోదు చేసిన అవైటెడ్ చిత్రం "మన శంకర వరప్రసాద్ గారు" కూడా ఒకటి. దర్శకుడు అనీల్ రావిపూడి మెగాస్టార్ కాంబినేషన్ లో తెరకెక్కిన ఈ మొదటి సినిమా ఎలా ఉందో ఫ్యామిలీ ఆడియెన్స్ లో మళ్ళీ అనీల్ రావిపూడి హిట్ కొట్టాడో లేదో ఈ రివ్యూలో చూద్దాం రండి. భారతీయ సెక్యూరిటీ ఏజెన్సీలో ఛీఫ్ సెక్యూరిటీ అడ్వైజర్ శంకర వరప్రసాద్ (చిరంజీవి) ఒక మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ కూడా ఇలా తనకి పరిచయం అయ్యిన ఓ పేరు మోసిన బిజినెస్ మ్యాగ్నెట్ జీవిఆర్ గ్రూప్స్ కంపెనీ అధినేత్రి శశిరేఖ (నయనతార) తో మాట లేకుండా జరిగిన పరిచయం పెళ్లి వరకు వెళ్ళిపోతుంది. కానీ ఆమె తండ్రి (సచిన్ ఖేడేకర్) మాత్రం ప్రసాద్ ని శశిరేఖ, పిల్లలు నుంచి విడదీస్తాడు. మరి వీరి విడాకులకు గల అంత బలమైన కారణం ఏంటి ? మళ్ళీ వరప్రసాద్ ఎలా వారి కుటుంబంలోకి ఎంటర్ అయ్యాడు ? అక్కడ తనకి పోటీకి వచ్చిన మైనింగ్ మొఘల్ వెంకీ గౌడ (వెంకటేష్) ఎంట్రీ తర్వాత ఎలా మారింది. ఈ క్రమంలో సస్పెండెడ్ పోలీస్ వీరేంద్ర పాండే (సుదేవ్ నైర్) ఎందుకు శశిరేఖ, పిల్లలని చంపాలని చూస్తాడు అనేవి తెలియాలి అంటే ఈ చిత్రాన్ని చూసి తెలుసుకోవాల్సిందే.దర్శకుడు అనీల్ రావిపూడి మీద ఒక మీమ్ లాంటిది ఉంటుంది. 'నేను మీకు దొరకనురా' అని అది నూటికి నూరుపాళ్లు నిజమే అని ఈ సినిమా చూసిన ఆడియెన్స్ కి ఒక క్లారిటీ వచ్చేస్తుంది. ఇద్దరు సీనియర్ సూపర్ స్టార్స్ ని తన చేతికిచ్చి ఒక సాలిడ్ ఎంటర్టైనర్ తీయమని ఫ్రీడమ్ ఇస్తే ఎలా ఉంటుందో అందుకు కావాల్సిన సామాగ్రి అంతా కూడబెట్టి ఈ సంక్రాంతికి ఇళ్లలో చేసుకునే కలగూర తరహాలో ప్యాకెడ్ ఎంటర్టైనర్ తాను చేసి పెట్టారని చెప్పొచ్చు. సినిమా ఆద్యంతం ఎక్కడా బోర్ లేకుండా మంచి ఎంటర్టైనింగ్ గా వెళ్లిపోతూనే ఉంటుంది. ఇక మెగాస్టార్ నుంచి చాలా కాలంగా మిస్ అవుతున్న వింటేజ్ కామెడీ అండ్ మాస్ వైబ్స్ ని ఇందులో దర్శకుడు పర్ఫెక్ట్ గా ప్రెజెంట్ చేశారు. మెగాస్టార్ స్వాగ్ గాని ఎమోషన్స్ గాని ముఖ్యంగా కామెడీ టైమింగ్ ఇందులో అదిరిపోయాయి. అంతే కాకుండా అనీల్ రావిపూడి మార్క్ ఆసనాలు, ప్రతిజ్ఞలు లాంటివి కూడా థియేటర్స్ లో భళే పేలుతాయి. ఫస్టాఫ్ లో అయితే సాలిడ్ హిలేరియస్ సీక్వెన్స్ లు ఒకదాని తర్వాత ఒకటి పడుతూనే ఉంటాయి. మీరు నవ్వుకోండి అన్నట్టు అనీల్ డిజైన్ చేసి ఆడియెన్స్ మీదకి వదిలేసారు. మరీ ముఖ్యంగా బుల్లిరాజు (మాస్టర్ రేవంత్) ఎపిసోడ్స్ అయితే మరో లెవెల్లో వర్కౌట్ అయ్యాయి. ఇలా ఫస్టాఫ్ తర్వాత సెకండాఫ్ లో కూడా సాలిడ్ ఎంటర్టైన్మెంట్ అండ్ మిగతా ఎమోషన్స్ కూడా బ్యాలన్స్ గా దర్శకుడు తీసుకెళ్లిన విధానం ఇందులో మెప్పిస్తుంది. ముఖ్యంగా వెంకీ మామ తెరపైకి వచ్చిన తర్వాత నుంచి సినిమా ఎండింగ్ వరకు అలా పికప్ అయ్యి వెళ్ళిపోయింది. ఇక మెగాస్టార్ అండ్ వెంకీ మామ ఇద్దరి మీద వచ్చిన ప్రతీ సీన్ హైలైట్ అంతే.. ఒకరి పాటకి ఒకరు డాన్స్ లు ఒకరి డైలాగ్ లు ఒకరు చెప్తూ ఉంటే ఆ ఫీల్ థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాల్సిందే. ఇక వెంకీ మామ కూడా తన రోల్ లో చాలా హ్యాండ్సమ్ అండ్ డైనమిక్ గా కనిపించారు. వీరితో పాటుగా నయనతార రోల్ కూడా చాలా బాగుంది. తన పాత్రలో వెయిట్ క్యారీ అవుతూ సినిమా మొత్తం వెళుతుంది. తన రోల్ లో నయన్ బాగా చేశారు. ఇక కొంచెం నెగిటివ్ అండ్ ఫన్ టచ్ లో సచిన్ ఖేడేకర్ రోల్ కూడా అనీల్ రావిపూడి మార్క్ ఎక్స్ ప్రెసెన్స్ తో వర్కౌట్ అవుతాయి. వీరితో పాటుగా క్యాథరిన్, హర్షవర్ధన్ ఇంకా అభినవ్ లో మెగాస్టార్ తోనే ఆద్యంతం ఉంటూ తమ రోల్స్ లో బాగా చేశారు. అలాగే వారికీ చిరుకి నడుమ కామెడీ సీన్స్ ఎంటర్టైన్ చేస్తాయి. వీరితో పాటుగా నటి జరీనా వాహబ్ కూడా బాగా చేశారు. తనకి నయన్ కి నడుమ ఓ ఎమోషనల్ సీన్ బాగుంది. టాలీవుడ్ ఆడియెన్స్ లో ఒకో దర్శకుని సినిమా అంటే కొన్ని కొన్ని అంశాలు పక్కన పెట్టేయాలని ఆడియెన్స్ కి ఒక క్లారిటీ ఉంది. అలానే అనీల్ రావిపూడి సినిమాల విషయంలో కూడా కథ పరంగా పెద్దగా ఆశించకూడదు అనే క్లారిటీ కూడా ఉంటుంది. సో అలానే ఇందులో కూడా అంత బలమైన కథ లేదు. మనం చూసిన తెలిసిన లైన్ లోనే ఇది కూడా కనిపిస్తుంది. సో కొన్ని సీన్స్ అక్కడక్కడా రొటీన్ ఫీల్ కలిగిస్తాయి. అలాగే సెకండాఫ్ లో కొంచెం డ్రాగ్ అనిపిస్తుంది. కానీ తర్వాత సెట్టవుతుంది. అలాగే మెగాస్టార్ తో అనీల్ చాలా వరకు కామెడీ పండించారు కానీ ఇంకా తనలోని కామెడీ టైమింగ్ ని తోడుకొని ఉంటే బాగుండు. ఈ చిత్రంలో నిర్మాణ విలువలు డీసెంట్ గా ఉన్నాయి. సినిమాకి కావాల్సిన సెటప్, ప్రొడక్షన్ డిజైన్ బాగానే చేసుకున్నారు. ఇక భీమ్స్ సాలిడ్ వర్క్ అందించాడు కొన్ని తన మార్క్ ఫోక్ సాంగ్స్ కూడా సెపరేట్ గా అందించాడు. అలాగే సాంగ్స్ ఆల్రెడీ హిట్, బాక్గ్రౌండ్ స్కోర్ కూడా చాలా బాగా అందించాడు. కావాల్సిన సీన్స్ ని తన స్కోర్ తో ఎలివేట్ చేసాడు. కెమెరా వర్క్ డీసెంట్ గా ఉంది. తమ్మిరాజు ఎడిటింగ్ కూడా బాగానే ఉంది సెకండాఫ్ లో కొంచెం కేర్ తీసుకోవాల్సింది. అలాగే ఫైట్ సీక్వెన్స్ లు చాలా బాగా ప్లాన్ చేశారు. మెగాస్టార్ పై స్టైలిష్ టేకింగ్ అదిరింది. ఇక దర్శకుడు అనీల్ రావిపూడి పనితనంకి వస్తే.. పైన చెప్పిన విధంగానే తన వర్క్ మాత్రం గత సినిమాలతో పోలిస్తే చాలా బెటర్ అని చెప్పొచ్చు. కథ పరంగా పక్కన పెట్టేస్తే.. తన కథనం మాత్రం బాగా ప్లాన్ చేసుకున్నారు. ఎక్కడా బోర్ లేకుండా ప్లాన్ చేసుకున్న సీక్వెన్స్ లు అన్నీ వర్కౌట్ అవుతాయి. ముఖ్యంగా తన గత సినిమాల విషయంలో వినిపించే క్రింజ్ అనే కామెంట్స్ కి ఇందులో తావు ఇవ్వలేదు. ఆ రేంజ్ లో సర్ప్రైజ్ చేస్తాడు తాను. అలాగే ఫ్యామిలీ ఆడియెన్స్ టార్గెట్ గా డిజైన్ చేసుకున్న సన్నివేశాలు గాని డైలాగ్స్ గాని వారికి యిట్టె కనెక్ట్ అయ్యే విధంగా డిజైన్ చేయడంలో తన రైటింగ్ టీం ఎఫర్ట్స్ కనిపిస్తాయి. భార్య, భర్తలు వారి మధ్య స్పర్ధలు వచ్చాక జరిగే పరిణామాలపై కామెడీ యాంగిల్ లోనే కాకుండా ఎలా సర్దుకుపోవాలి అనే పాయింట్ ని కూడా డీసెంట్ గా చెప్పారు.



## నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ62

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఈ ఏడాది తొలి ప్రయోగం చేపట్టింది. పీఎస్ఎల్వీ సీ-62 రాకెట్‌ను ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఈ రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ద్వారా 14 ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ఈ ఉపగ్రహం బరువు 1,485 కేజీలు. దీనికి అన్వేషగా నామకరణం చేశారు. ఈ ప్రయోగం ద్వారా భూ పరిశీలన శాటిలైట్‌లో అత్యంత అధునాతమైనది 'ఈవోఎస్-ఎన్1' (అన్వేష)ను రోదసిలోకి పంపుతున్నారు. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ రూపొందించిన తొమ్మిదో పూర్తిస్థాయి వాణిజ్య ఉపగ్రహమిది. దేశ రక్షణ రంగానికి ఇది అత్యంత కీలకమని, ఇది 2026లో ఇస్రో చేపడుతున్న తొలి ప్రయోగమని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణన్ ఇప్పటికే తెలిపారు. రోదసి నుంచి భారత్ నిఘా సామర్థ్యాల్ని పెంచేదిగా, భూమిపై ఓ కన్నేసి ఉంచటంగా 'అన్వేష'ను సైంటిస్టులు పేర్కొన్నారు.



## పేదల ఆకలి తీర్చే ఢిల్లీ డెలివరీ బాయ్ ఆకాశ్ సరోజ్


ఢిల్లీకి చెందిన డెలివరీ బాయ్ ఆకాశ్ సరోజ్, తన సంపాదనలో సగాన్ని పేదల ఆకలి తీర్చడానికి ఉపయోగిస్తున్నాడు. రోడ్లపై నిరాశ్రయులకు భోజనం, దుప్పట్లు పంచిపెట్టే అతని దాతృత్వం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన తండ్రి కోరికను నెరవేరుస్తూ, ఆకాశ్ తన డాన్స్ ప్రతిభతో పాటు సేవా మనసుతో పేదలకు అండగా నిలుస్తున్నాడు. అతని సేవా కార్యక్రమాల వీడియోలు వేల వ్యూస్, లైక్స్ సాధిస్తూ, నెటిజన్ల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఆకాష్‌ను 'అసలైన ధనవంతుడు', 'మనసున్న మహారాజు' అని అభివర్ణిస్తున్నారు.



## తనూజపై క్రేజీ కామెంట్స్ చేసిన కళ్యాణ్ పడాల

బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 ముగిసి చాలా కాలమే అయిన, ఆ షోలోని కొన్ని బంధాలు మాత్రం ఇప్పటికీ ప్రేక్షకుల మధ్య చర్చనీయాంశంగానే ఉన్నాయి. ముఖ్యంగా విన్నర్ కళ్యాణ్ పడాల, రన్నర్ తనూజ మధ్య ఉన్న అనుబంధం మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా జరిగిన ఓ పబ్లిక్ ఈవెంట్‌లో కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు, ఇద్దరి మధ్య సంబంధంపై మళ్లీ అనేక సందేహాలకు తావిచ్చాయి. సాధారణంగా బిగ్‌బాస్ సీజన్ ముగిసిన తర్వాత విన్నర్‌పైనే స్పాట్‌లైట్ ఉంటుంది. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా కనిపించింది. కళ్యాణ్ పడాలతో పాటు తనూజ కూడా అదే స్థాయిలో పాపులారిటీ సంపాదించుకుంది. హౌస్‌లో వీరిద్దరి మధ్య కనిపించిన అండర్‌స్టాండింగ్, పరస్పర గౌరవం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. అందుకే ఫినాలే తర్వాత కూడా ఈ జంటపై ఆసక్తి తగ్గలేదు.

## పెళ్లికి నో చెప్పిందని ప్రియురాలి బిడ్డను కిడ్నాప్ చేసిన యువకుడు



ప్రేమ కోసం, ప్రేమించిన అమ్మాయి కోసం, అబ్బాయి కోసం ఎంతకైనా తెగిస్తుంటారు చాలా మంది. ప్రాణాలు తీసుకోవడం దగ్గరి నుంచి ప్రాణాలు తీయడం వరకు ఏదైనా చేస్తారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే కథలో మాత్రం ఓ ప్రేమికుడు ఎవరూ ఊహించని పని చేశాడు. ప్రియురాలు తనతో పెళ్లికి ఒప్పుకోలేదని.. ఏకంగా ఆమె కన్నకొడుకును కిడ్నాప్ చేశాడు. ఆపై ఢిల్లీ నుంచి బీహార్‌కు రైలులో పారిపోతుండగా పోలీసులు సినిమా ఫక్కీలో ఛేజ్ చేసి నిందితుడిని కాన్పూర్‌లో అరెస్ట్ చేశారు. అసలేం జరిగిందంటే..?
బీహార్‌కు చెందిన హేమంత్ కుమార్, ఢిల్లీలోని కపాషెరా ప్రాంతంలో నివసించే ఒక మహిళతో ప్రేమలో పడ్డాడు. హేమంత్ ఆమెను పెళ్లి చేసుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే మూడు రోజుల క్రితం బీహార్ నుంచి ఢిల్లీకి వచ్చి ఆమెను పెళ్లి చేసుకోవాలని కోరాడు. అయితే సదరు మహిళ తనకు ఇప్పటికే పెళ్లయిందని.. ఏడాది వయసున్న బాబు ఉన్నాడని, కాబట్టి పెళ్లి చేసుకోవడం సాధ్యం కాదని తెగేసి చెప్పింది. ప్రియురాలి సమాధానంతో హేమంత్ ఆగ్రహంతో ఊగిపోయాడు. తమ పెళ్లికి ఆ చిన్నారే అడ్డుగా ఉన్నాడని భావించాడు. పక్కా ప్లాన్ ప్రకారం.. బాబుకు బొమ్మలు కొనిస్తానని నమ్మించి కిడ్నాప్ చేశాడు. ఆపై నేరుగా రైల్వే స్టేషన్‌కు వెళ్లి బీహార్ వెళ్లే విక్రమశిల ఎక్స్‌ప్రెస్ జనరల్ కోచ్ ఎక్కేశాడు. రైలులో బాబు ఏడుస్తుంటే.. తల్లికి ఒంట్లో బాలేదని, బీహార్‌లో ఉన్న నానమ్మ దగ్గరకు తీసుకెళ్తున్నానని తోటి ప్రయాణికులను నమ్మించాడు.

## ఇరాన్‌పై అమెరికా దాడులు.. ఆందోళనకారులకు సాయం చేస్తామన్న ట్రంప్



ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలపై ఆ దేశం ఉక్కుపాదం మోపుతుండటంతో అమెరికా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఇరాన్‌పై చేయదగిన దాడుల గురించి అధ్యక్షుడు ట్రంప్‌నకు ఆ దేశ అధికారులు వివరించారు. ఇరాన్ భద్రతా వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం గురించి అధికారులు ట్రంప్‌నకు వివరించారు. అయితే, ట్రంప్ తుది నిర్ణయం తీసుకోలేదు. నిరసనకారులపై ఖమేనీ ప్రభుత్వం తీవ్ర స్థాయిలో విరుచుకుపడటం కొనసాగితే, పరిమిత స్థాయిలో దాడులు చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. ఇరాన్ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం చూస్తున్నదని, ఎన్నడూ లేనంత స్థాయిలో ఈ ఆకాంక్ష ఉందని ట్రంప్ చెప్పారు. నిరసనకారులకు సాయపడటానికి అమెరికా సిద్ధంగా ఉందన్నారు. అమెరికా విదేశాంగ శాఖ ప్రత్యేకంగా ఓ హెచ్చరిక చేసింది. "ప్రెసిడెంట్ ట్రంప్‌తో ఆటలొద్దు. తాను ఏదో చేస్తానని ఆయన అంటే దాని అర్థం ఆయనకు తెలుసు" అని పేర్కొంది. మరోవైపు, ఇరాన్‌పై అమెరికా జోక్యం చేసుకోనున్నట్టు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇజ్రాయెల్ హైఅలర్ట్ ప్రకటించింది.



## మూడేళ్లుగా సినిమాలకు దూరం

తెలుగు, హిందీ సినీరంగాల్లో అందం, అభినయంతో ఆకట్టుకున్న తారలు చాలా మంది ఉన్నారు. కేవలం ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్స్ అయిన హీరోయిన్స్ ఉన్నారు. అయితే ఫస్ట్ మూవీతో ఓ రేంజ్ క్రేజ్ వచ్చినప్పటికీ ఆ తర్వాత అవకాశాలు అంతగా రాని ముద్దగుమ్మలు ఉన్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ మాత్రం సరైన సక్సెస్ కోసం కొన్నాళ్లపాటు ఎదురుచూసింది. అయినా ఎలాంటి బ్రేక్ రాలేదు. దీంతో నెమ్మదిగా సినిమాలకు దూరమైపోయింది. ఆమె వెండితెరపై కనిపించి మూడేళ్లు అవుతుంది. కానీ ఇప్పటికీ ఏమాత్రం క్రేజ్ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అందం, అద్భుతమైన నటనతో మెప్పించినప్పటికీ.. ఈ అమ్మడుకు అదృష్టం కలిసి రాలేదు. గ్లామర్ షోలతో కుర్రకారుకు మెంటలెక్కించిన ఈ వయ్యారి ఎవరో తెలుసా.. ? సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ ఈ బ్యూటీకి రోజు రోజుకి ఫాలోవర్స్ పెరిగిపోతున్నారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com EVENING EDITION 4 PM



## తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తి కాదన్న కేటీఆర్

తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కాబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో అసలైన రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ఉంటుందని ఉద్ఘాటించారు. ఆదివారం నాడు ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ముఖ్య నేతలతో పురపాలక ఎన్నికల సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన గెలుపు కేవలం గాలివాటం మాత్రమేనని కొట్టిపారేశారు. ఆ సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్లే అది సాధ్యమైందని, క్షేత్రస్థాయిలో బీజేపీకి ఎలాంటి బలం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ సీనియర్ నేతలు ఘోరంగా ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు.గడిచిన 24 నెలల కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యాలతో నిండిపోయిందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను, హామీల వంచనను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.కృష్ణా నది జలాల వాటా, ఇతర అంతర్రాష్ట్ర సమస్యల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయంలో బీజేపీ కూడా మౌనంగా ఉంటూ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్ 24 నెలల అసమర్థ పాలనను, బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవలి ఉప ఎన్నికలు, పంచాయతీ పోల్స్‌లో ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నేత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కూడా పాల్గొన్నారు.



## తెలంగాణలో చలి తీవ్రత

తెలంగాణలోని పలు జిల్లాల్లో చలి తీవ్రత పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. హైదరాబాద్, మెదక్ వంటి ప్రాంతాల్లో నిన్నటి కంటే ఉష్ణోగ్రతలు తగ్గాయి. రాగల రెండు రోజుల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం, రాత్రిపూట సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఆదిలాబాద్, నిర్మల్, కొమరం భీం ఆసిఫాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. భద్రాచలంలో 19 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 7.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు, ఏపీలోని చిత్తూరు, తిరుపతి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

### అమరావతిలో ఎన్టీఆర్ భారీ విగ్రహం..
## రూ.1750 కోట్లు ఖర్చు

కూటమి ప్రభుత్వం గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం తరహాలో అమరావతిలో భారీ ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించాలని యోచిస్తోంది. ఈ ప్రతిపాదన లక్ష్యం ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రధాన పర్యాటక మైలురాయిని సృష్టించడం. ఇటీవల జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం తర్వాత, మంత్రి నారాయణ తెలిపిన వివరాల ప్రకారం, విగ్రహానికి అయ్యే ఖర్చు రూ.1,750 కోట్లు, బరువు 3,500 మెట్రిక్ టన్నుల కాంస్యంతో 182 అడుగుల ఎత్తు ఉంటుంది. సందర్శకులు 160 అడుగుల వరకు లిఫ్టుల ద్వారా వెళ్లి నగరాన్ని వీక్షించవచ్చు. అయితే, ఈ ప్రతిపాదనపై సీపీఐ, బీసీవై పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి.




### అలియా
## హాట్ లుక్స్

అలియా భట్ లేడీ గూఢచారిగా నటించిన ఈ యాక్షన్ డ్రామాలో వామికా గబ్బి మరో ప్రధాన పాత్ర పోషించగా బాబీ డియోల్ విలన్ గా నటిస్తున్నాడు. పోస్ట్ పోన్ కు కారణం అధికారికంగా చెప్పలేదు కానీ గ్రాఫిక్స్ కు సంబంధించిన అవుట్ పుట్ అంత సంతృప్తికరంగా రాకపోవడంతో పాటు స్టోరీ పరంగా తలెత్తిన కొన్ని లోపాలు సరిచేయడానికి టైం అవసరం కావడంతో వాయిదా వేశారని ముంబై టాక్. ఇదంతా వార్ 2 ప్రభావమే అంటున్నారు. ఒకవేళ వార్ 2 కనక బ్లాక్ బస్టర్ అయ్యుంటే అల్ఫా చెప్పిన టైంకే వచ్చేది. పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ కు రంగం సిద్ధమయ్యేది. కానీ ఇప్పుడివన్నీ పెండింగ్ లో పడుతున్నాయి. సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్ లు సైతం ఈ కొనసాగింపుల పట్ల ఏమంత ఆసక్తిగా లేరట. ఎంతసేపూ ఒకే తరహా విలన్ ని పెట్టి కేవలం ఆర్టిస్టులను మార్చుకుంటూ కథలు చెబుతున్న విధానం క్రమంగా ఫేడ్ అవుట్ అవుతుందని గుర్తించారు.




### పబ్‌లో పరిచయమైన అమ్మాయి..
## తనతో మాట్లాడట్లేదని హత్య..



హైదరాబాద్ బోరబండలో యువతి దారుణ హత్యకు గురైంది. పబ్‌లో పరిచయమైన అమ్మాయి తనతో మాట్లాడటం మానేసిందనే కోపంతో హత్య చేసి గోడ పక్కనే పడేశాడు. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. జహీర్ జ్యూస్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. పబ్‌లో పనిచేసే సమయంలో అతనికి ఖనీజ్ ఫాతిమా పరిచయం అయ్యింది. ఇద్దరూ కొంతకాలం స్నేహంగానే ఉన్నారు. అయితే ఇటీవల ఫాతిమా వేరే పబ్‌లో ఉద్యోగంలో చేరింది. అప్పటి నుంచి జహీర్‌తో మాట్లాడటం తగ్గించింది. దీంతో ఫాతిమాపై అనుమానం పెంచుకున్న అతను.. ఆమెను చంపేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో మాట్లాడుకుందామని చెప్పి ఎర్రగడ్డ మెంటల్ ఆస్పత్రి వెనుక ఉన్న నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడే ఆమెను చంపేసి, పక్కనే ఉన్న బస్తీకి వెళ్లాడు. బస్తీవాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ హత్యపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. హత్యకు గల అసలు కారణాలేంటి? నిజంగానే మాట్లాడటం లేదని హత్య చేశాడా? ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆన్‌లైన్ గేమ్.. యువకుడు ఆత్మహత్య!



కేశంపేట మండల కేంద్రంలో బతుకుదెరువు కోసం వచ్చిన బీహార్ రాష్ట్రానికి చెందిన గుడ్డు కుమార్యా దేవ్ అనే కూలీ ఆన్‌లైన్ గేమింగ్ కి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడు. రెండు నెలల క్రితం రాఘవేందర్ వద్ద పనికి చేరిన కుమార్ యాదవ్, కూలీ డబ్బులను గేమింగ్ లో పోగొట్టుకునేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 6న పని ప్రదేశం నుంచి వెళ్లిపోయిన అతన్ని వెతుకుతుండగా, ఆదివారం కేశంపేట గ్రామశివారులోని వాగు సమీపంలో చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.



## భారత్‌కు చేరుకున్న జర్మనీ చాన్స్‌లర్ మెర్జ్

ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు జర్మనీ చాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్ రెండు రోజుల పర్యటన కోసం భారత్ చేరుకున్నారు. సోమవారం ఉదయం అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. జనవరి 12 నుండి 13 వరకు సాగే ఈ పర్యటనలో భాగంగా, మెర్జ్ ప్రధాని మోదీతో కలిసి సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించి, అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారు. గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో ఉన్నత స్థాయి చర్చలు జరగనున్నాయి.

### 20 రోజుల్లో ఉద్యోగులకు
## గుడ్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో పదోన్నతులు కల్పించేందుకు స్పష్టమైన ప్రణాళికను రూపొందించింది. మరో 20 రోజుల్లో ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ విజయానంద్ అత్యవసర మెమో జారీ చేశారు. ఈ నెల 21వ తేదీలోపు హెచ్‌ఓడీలు ప్రతిపాదనలు పంపాలని, 29 నాటికి డీపీసీ పూర్తిచేసి, 31లోపు పదోన్నతుల జీవోలు జారీ చేయాలని ఆదేశించారు. ఇకపై ప్రతి ఏడాది ఇదే షెడ్యూల్ పాటించాలని స్పష్టం చేశారు.



### ట్రంప్ ప్రకటనతో
## వెనుజువెలాలో సరికొత్త సంక్షోభం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ఖాతాలో వెనుజువెలాకు తాత్కాలిక అధ్యక్షుడిగా తనను తాను ప్రకటించుకున్నారు. డ్రగ్స్ ఆరోపణల నేపథ్యంలో వెనుజువెలాపై సైనిక చర్యకు పాల్పడి, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించిన తర్వాత ఈ ప్రకటన చేశారు. వెనుజువెలాలో స్థిరమైన ప్రభుత్వం కొలువు తీరే వరకు తమ పర్యవేక్షణ ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. ఈ చర్య అంతర్జాతీయంగా కొత్త ఆందోళనలకు దారితీసింది. బలమైన దేశాలు బలహీన దేశాలను లక్ష్యంగా చేసుకుంటే పరిస్థితి ఏంటనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది.





### ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి
## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ పంచాయతీ జిన్నా అనూషతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు. గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు.